క్లుప్తంగా

సుబ్బారాయుడిని దర్శించుకున్న డీఎస్పీ



ముదినేపల్లి రూరల్: ప్రసిద్ధి చెందిన సింగరాయపాలెం-చేవూరుపాలెం సెంటర్లోని శ్రీసుబ్రహ్మణ్యేశ్వరస్వామిని ఏలూరు డీఎస్పీ ఈ శ్రీనివాసులు శనివారం దర్శించుకున్నారు. శ్రీనివాసులకు పాలకవర్గ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికారు. స్వామివారి పుట్టలో పాలుపోయించి దర్శనం చేయించారు. డీఎస్పీ ఆలయ చరిత్ర గురించి అర్చకులను అడిగి తెలుసుకున్నారు. డీఎస్పీకి స్వామివారి చిత్రపటాన్ని అర్చకులు అందజేసి తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

అంకిత భావంతో పనిచేస్తే గుర్తింపు



గుడివాడ టౌన్(నందివాడ): వృత్తిపట్ల అంకితభావం కలిగి సేవచేసే వారికి ప్రభుత్వం ప్రత్యేక గుర్తింపు ఇస్తుందని నందివాడ ఎంపీపీ పెయ్యల ఆదాం అన్నారు. మండలంలోని జనార్దనపురం గ్రామానికి చెందిన డిజిటల్ అసిస్టెంట్ వర్రే మౌనికను శనివారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సత్కరించారు. మౌనిక సేవలను గుర్తించి ఉత్తమ సేవా పురస్కారం జిల్లా కలెక్టర్ అందజేశారని అన్నారు. మల్లంపల్లి చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు మౌనికను సత్కరించడం అభినందనీయం అన్నారు. ఇది అంకిత భావంతో పనిచేసే వారిని ప్రోత్సహించాలన్నారు. ఎంపీడీఓ కేవీ కోటేశ్వరరావు, ట్రస్ట్ చైర్మన్ మల్లంపల్లి వెంకట్రావు, ఎంపీడీఓ కార్యాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో సామూహిక కుంకుమార్చన



గుడివాడ టౌన్: స్థానిక గౌరీశంకరపురంలో వేంచేసియున్న గౌరీశంకర స్వామి (చిన్న శివాలయం) దేవస్థానంలో శనివారం సామూహిక కుంకుమార్చన నిర్వహించారు. శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని మహిళలు ఈ పూజా కార్యక్రమం నిర్వహించారు. 100 మందికి పైగా పుణ్యస్త్రీలు పూజా కార్యక్రమంలో పాల్గొన్నట్లు ఈఓ నటరాజన్ షణ్ముగం తెలిపారు.

ప్రకృతి వ్యవసాయంతో ప్రయోజనాలు అనేకం



కైకలూరు(కలిదిండి): ప్రకృతి వ్యవసాయంతో రైతులకు అధిక ప్రయోజనాలు కలుగుతాయని ప్రకృతి వ్యవసాయ డిజిటల్ సీఆర్పీ పి.గౌతమ్‌కుమార్ చెప్పారు. కలిదిండి మండలం కోరుకొల్లు గ్రామ రైతుభరోసా కేంద్రం వద్ద వ్యవసాయశాఖ, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కార్యక్రమం శనివారం నిర్వహించారు. ప్రకృతి వ్యవసాయ కషాయాలు, వేపపిండి, గ్రోత్ ప్రమోటర్, పసుపు పళ్లాలు, లింగాకర్షక బుట్టలు, పాల ఇంగువ, కంది గింజలతో కూడిన కిట్లను రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కలిదిండి మండల ఇంచార్జ్ వెంకటలక్ష్మి, గ్రామ వ్యవసాయ సహాయకులు మధుబాబు, స్టీఫెన్ , ఐసీఆర్పీలు నజీర్ ఖాన్, నాగలక్ష్మి, రైతులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం

ఉత్తర చిరువోలులంక (మోపిదేవి): ప్రాథమిక స్థాయిలోనే విద్యకు బలమైన పునాది వేయాలని ఇన్‌చార్జి ఎంఈఓ విద్యాసాగర్ అన్నారు. ఉత్తర చిరువోలులంక ప్రాథమికోన్నత పాఠశాలలో ఇటీవల బదిలీ అయిన ఇరువురు ఉపాధ్యాయులను సర్పంచ్ చింతా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. సన్మాన గ్రహీతలు ఉపాధ్యాయులు కుమార్, జ్యోతి మాట్లాడుతూ 2017లో అప్పటి దాత, ఇప్పటి సర్పంచ్ శ్రీనివాసరావు సహకారం విద్యార్థుల సంఖ్య పెరిగిందన్నారు. హెచ్ఎం ఎస్. ఉమామహేశ్వరరావు, పీఏసీఎస్ చైర్‌పర్సన్ రెడ్రౌతు వెంకట రమణ, ఎస్ఎంసీ చైర్మన్ ఎస్. రాము పాల్గొన్నారు.

రేపటి నుంచి ఆక్యుప్రెజర్ వైద్యశిబిరం

మచిలీపట్నంటౌన్: వాసవీ విద్యార్థి సహాయ నిధి ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం నుంచి ఈనెల 26వ తేదీ వరకు వైబ్రేషన్ సుజోక్, అయస్కాంత చికిత్స శిబిరం నిర్వహిస్తామని ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు కొత్తగుండు రమేష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. శిబిరాన్ని సోమవారం వైఎస్సార్ సీపీ జోనల్ ఇన్‌చార్జి పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) ప్రారంభిస్తారన్నారు.

పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమానికి కృషి

ఎమ్మెల్యే డీఎన్నార్



కైకలూరులో పారిశుద్ధ్య కార్మికుల గృహాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్

కైకలూరు: పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమానికి పంచాయతీలు అధిక ప్రాధాన్యత కల్పించడం అభినందనీయమని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) అన్నారు. సర్పంచ్ దానం మేరీ నవరత్నకుమారి కృషితో రూ.7 లక్షల పంచాయతీ నిధులతో ఫైర్‌స్టేషన్ రోడ్డులో నిర్మించిన 10 శాశ్వత గృహాలను ఎమ్మెల్యే శనివారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ కైకలూరు మేజర్ పంచాయతీలో అనేక అభివృద్ధి పనులు పూర్తి చేశామన్నారు. ముఖ్యంగా పలు వార్డుల్లో సీసీ రోడ్లను నిర్మించినట్టు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్, వార్డు సభ్యుల కృషిని అభినందించారు. త్వరలో మరిన్ని గృహాలను నిర్మిస్తామని ప్రకటించారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులు 60 మందికి రెండు జతల దుస్తులు, సబ్బులు, కొబ్బరి నూనె, ప్రథమ చికిత్స బాక్సు, పాదరక్షలతో కూడిన కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అడవి కృష్ణ, సర్పంచ్ దానం మేరీ నవరత్నకుమారీ, ఏలూరు జిల్లా వైఎస్సార్ సీపీ సేవాదళ్ అధ్యక్షుడు బలే నాగరాజు, ఏఎంసీ చైర్‌పర్సన్ దండే పుష్పలత, వైస్ ఎంపీపీ మహ్మద్ జహీర్, మండల పార్టీ అధ్యక్షుడు భత్రాజు శివాజీ, సర్పంచ్‌ల ఫోరమ్ అధ్యక్షుడు చెరుకువాడ బలరామరాజు, మహ్మద్ గాలిబ్ బాబు, సమతం శ్రీను, ఘంటసాల కృపారావు, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి శివన్నారాయణ, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

సీసీ రోడ్లు ప్రారంభం

స్థానిక వైఎస్సార్ నగర్‌లో రూ.20 లక్షల గడప గడపకు మన ప్రభుత్వం నిధులు, రూ.5.65 లక్షల ఇతర నిధులతో నిర్మించిన సీసీ రోడ్లను ఎమ్మెల్యే డీఎన్నార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

పాల ఉత్పత్తిదారుల అభ్యున్నతే లక్ష్యం

విజయవాడ కృష్ణామిల్క్ యూనియన్ అధ్యక్షుడు చలసాని ఆంజనేయులు

పామర్రు: పాల ఉత్పత్తి దారుల ఆర్థిక అభ్యున్నతే లక్ష్యంగా కృష్ణా మిల్క్ యూనియన్ కృషి చేస్తోందని యూనియన్ జిల్లా అధ్యక్షుడు చలసాని ఆంజనేయులు అన్నారు. స్థానిక పాల శీతల కేంద్రంలో కేంద్రం పరిధిలోని పాల సొసైటీ అధ్యక్షులకు అదనపు బోనస్సు చెక్కుల పంపిణీ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ రైతులను బలోపేతం చేయాలనే ఉద్దేశంతో యూనియన్ పలు సంక్షేమ పథకాలను అమలుజేస్తోందని అన్నారు. క్షీరబంధు, కల్యాణమస్తు, విద్యాదీవెన, సెమన్‌లను సబ్సిడీపై అందజేస్తున్నామన్నారు. పాల ఉత్పత్తి దారులకు సబ్సిడీపై తెలగ పిండి, క్యాల్షియం, గడ్డి జాతి విత్తనాలను అందజేస్తున్నామన్నారు. పాల శీతల కేంద్రం పరిదిలోని 150 సంఘాల అధ్యక్షులకు రూ.1,05,40,406 విలువైన చెక్కులను అందజేశామని అన్నారు. 2023 ఏప్రిల్ 1వ తేదీ నుంచి జూలై 31వ తేదీ వరకు పాలు పోసినవారికి అదనపు బోనస్సును ఈ ఏడాదిలో తొలివిడతగా అందించామన్నారు. అనంతరం అధ్యక్షుల చేతుల మీదుగా సొసైటీలకు బోనస్సు చెక్కులను అందజేశారు. జిల్లా బోర్డు డైరెక్టర్లు వేమూరి సాయి వెంకట రమణ, ట్రస్టు బోర్డు డైరెక్టర్ గోళ్ల పూర్ణ మల్లిఖార్జునరావు, పీడ్ కమిటీ మెంబర్ గంధం సుజాత, పాల శీతల కేంద్రం మేనేజర్ చిట్టూరి దామోదరకృష్ణ గోపినాథ్, రూట్ సూపర్‌వైజర్లు, సంఘాల అధ్యక్షులు, వేతన కార్యదర్శిలు పాల్గొన్నారు.

పీఏసీఎస్ ఆర్థిక సాయం

గుడివాడరూరల్: మోటూరు సొసైటీ రైతులు, ఖాతాదారుల అభివృద్ధికి సంఘం ఎప్పుడూ ముందుంటుందని పీఏసీఎస్ చైర్మన్ ఇమ్మడి అశోక్ కుమార్ పేర్కొన్నారు. శనివారం మండలంలోని మోటూరు గ్రామంలో సొసైటీ రైతులు ఇద్దరు ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులకు సొసైటీ తరపును ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షుడు అశోక్‌కుమార్ మాట్లాడుతూ మోటూరు పీఏసీఎస్ సొసైటీలో ఖాతాదారులు, రైతులకు సొసైటీ అండగా ఉంటుందన్నారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన నల్లం పెదనాగేశ్వరరావు, శవ్వా నాగేంద్రుడు కుటుంబ సభ్యులకు సొసైటీ తరపున అందజేశామన్నారు. గతంలో రూ.5 వేలు చొప్పున అందజేసే వారని ప్రస్తుత వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దాన్ని రూ.10 వేలకు పెంచామన్నారు. భవిష్యత్‌లో కూడా వారికి సొసైటీ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో సొసైటీ కార్యదర్శి నారాయణరావు, ఆయా కుటుంబాల సభ్యులు, సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.



సాయం అందజేస్తున్న సొసైటీ అధ్యక్షుడు అశోక్‌కుమార్

ప్రభుత్వాన్ని విమర్శిస్తే ఉపేక్షించం

ఎంపీపీ రాజామణి, వైఎస్సార్ సీపీ నేతలు

తోట్లవల్లూరు: ప్రజా సంక్షేమమే లక్ష్యంగా సుపరిపాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని, ప్రభుత్వాన్ని అబద్దపు ఆరోపణలతో టీడీపీ నేతలు విమర్శిస్తే ఉపేక్షించేది లేదని ఎంపీపీ ఈడ్పుగంటి రాజామణి హెచ్చరించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం మాట్లాడారు. మండల పరిషత్ సమావేశంలో టీడీపీకి చెందిన బొడ్డపాడు సర్పంచ్ మూడే శివశంకర్, గరికపర్రు సర్పంచ్ వీరంకి రమాదేవి, జనసేనకు చెందిన ఐలూరు సర్పంచ్ పిరాటి సుజాత వ్యవహరించిన తీరు బాధాకరమన్నారు. సుమారు 45 నిమిషాల పాటు సమావేశంలో గందరగోళం సృష్టించి, ఎంత బతిమాలినా నేలపై బైఠాయించి, సభను అడ్డుకునే ప్రయత్నం చేశారన్నారు. జెడ్పీటీసీ జొన్నల రామ్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ శివశంకర్ సభలో అలజడి సృష్టించి, తమపై నిందలు మోపటం తగదన్నారు. బొడ్డపాడులో తాగునీటి అవసరాల నిమిత్తం మండల పరిషత్ నిధులు రూ.3 లక్షలు వెచ్చించి బోరు వేయించామని రామ్మోహన్ రెడ్డి తెలిపారు. గడప గడపకు నిధులు మంజూరైతే పనులకు సంబంధించి ఇంతవరకు పంచాయతీ తీర్మానం శివశంకర్ ఇవ్వలేదని పేర్కొన్నారు. ఐలూరులో శివరాత్రి ఉత్సవాలను పట్టించుకోని సర్పంచ్ సుజాత ప్రభుత్వాన్ని విమర్శించటం హాస్యాస్పదమన్నారు.



తోట్లవల్లూరులో మాట్లాడుతున్న ఎంపీపీ రాజామణి, జెడ్పీటీసీ రామ్మోహన్‌రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి

వర్ల నోరు అదుపులో పెట్టుకో..

పామర్రు ఎమ్మెల్యే కై లే అనిల్‌కుమార్ పై, ప్రభుత్వంపై అవాకులు, చవాకులు పేలుతున్న టీడీపీ ఇన్‌చార్జి వర్ల కుమార్‌రాజా నోరు అదుపులో ఉంచుకోవాలని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కళ్లం వెంకటేశ్వరరెడ్డి అన్నారు. నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పాటుపడుతున్న ఎమ్మెల్యే కై లేపై నిత్యం అసత్య ఆరోపణలు చేసి పబ్బం గడుపుకోవటం తగదన్నారు. డీసీఎంఎస్ డైరెక్టర్ కిలారం శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ మెల్లంపల్లి వెంకటేశ్వరరావు, సర్పంచ్‌లు బొమ్మారెడ్డి వెంకటేశ్వరరెడ్డి, ఆరేపల్లి రాము, శీలం రమేష్, ఎంపీటీసీ సభ్యులు కాసరనేని అనూరాధ, మరీదు మధుబాబు, నాయకులు పీఎస్ కోటేశ్వరరావు, మర్రెడ్డి శేషిరెడ్డి, ఈడ్పుగంటి రూబెన్, దారం నాగగోపి, దాసరి ఠాగూర్, ఆళ్ల సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

ర్యాగింగ్‌కు దూరంగా ఉండాలి

సీనియర్ సివిల్ జడ్జి షణ్ముఖరావు

కైకలూరు: ర్యాగింగ్‌కు పాల్పడి విద్యార్థులు విలువైన జీవితాన్ని నాశనం చేసుకోవద్దని కైకలూరు సీనియర్ సివిల్ కోర్టు జడ్జి జి.షణ్ముఖరావు సూచించారు. స్థానిక వైవీఎన్నార్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో బార్ అసోషియేషన్, మండల లీగల్ సెల్ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సును శనివారం నిర్వహించారు. జడ్జి మాట్లాడుతూ సరదాగా మొదలైన ర్యాగింగ్ వల్ల అనేక మంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్న సంఘటనలు న్నాయన్నారు. ర్యాగింగ్ చేసినట్లు నిర్ధారణ అయితే 10 ఏళ్ల శిక్షపడే అవకాశం ఉందన్నారు. కేసులు నమోదయితే ఉద్యోగ అవకాశాలు కోల్పోతారన్నారు. విద్యార్థులు చదువుపై దృష్టి సారించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ఈ సందర్భంగా పలు చట్టాలను వివరించారు. అనంతరం డిగ్రీ కాలేజీ అధ్యాపకులు ఏర్పాటు చేసిన కాలేజీ లీగల్ క్లబ్ బ్రోచర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కైకలూరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎంవీవీ.సత్యనారాయణ, డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ బి.రఘునాథరెడ్డి, బార్ వైస్ ప్రెసిడెంట్ ఎంఎస్ఎస్.రాజు, జాయింట్ సెక్రటరీ చావలి శంకర్ శాస్త్రి, మహిళా ప్రతినిధి ఎండీ రజిమున్ని, మేడిశెట్టి పాములు, సీనియర్ న్యాయవాదులు వి. వెంకటేశ్వరరావు, పి.పవన్ కాంత్, ఎండీ గాలిబ్, అలేఖ్య, శ్రావణి, కన్వీనర్ ఎం హరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి షణ్ముఖరావు

సబ్‌జైలు సందర్శన

యువకులు సెల్ ఫోన్లకు బానిసలుగా మారవద్దని సీనియర్ సివిల్ కోర్టు జడ్జి జి.షణ్ముఖరావు చెప్పారు. కై కలూరు సబ్‌జైలును ఆయన శనివారం సందర్శించారు. జైలు జీవి తం గడుపుతున్న వారిలో ఎక్కువగా మైనర్లు ఉండటం గమనించి ఆయన పలు సూచనలు చేశారు. మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో న్యాయ సహాయ కేంద్రం ద్వారా చట్టాలపై అవగాహన కల్పించారు. సెల్ ఫోన్లకు బానిసలై ఆన్‌లైన్‌లో చూసి కొందరు నేరాలకు పాల్పడుతున్నారన్నారు. ఖైదీలకు అందుతున్న సేవల వివరాలను జైలర్ బొత్స అప్పారావును అడిగి తెలుసుకున్నారు. ఒక్కో ఖైదీ కేసు వివరాలను పరిశీలించారు. బార్ అసో సియేషన్ అధ్యక్షుడు ఎంవీవీ.సత్యనారాయణ,న్యాయవాదులు ఎంఎస్ఎస్.రాజు, శంకర్ శాస్త్రి, అడ్డగర్ల రాంబాబు, డీ శివప్రసాద్, ఓ దేవేంద్రనాద్ బాబు పాల్గొన్నారు.

బాలయోగి పేరున భవనం నిర్మించాలి

మండవల్లి: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, జీఎంసీ బాలయోగి పేరున భవనం నిర్మాణానికి కైకలూరులో 16 ఏళ్ల క్రితం స్థలం కేటాయించారు. ఆ స్థలంలో భవన నిర్మాణ పనులు త్వరగా చేపట్టాలని అంబేడ్కర్ అసోసియేషన్ మండవల్లి అధ్యక్షుడు ఎల్ఎస్ భాస్కరరావు శనివారం పేర్కొన్నారు.

నేడు గద్దర్ సంస్మరణ సభ

గుడివాడ టౌన్: ప్రజా గాయకుడు, విప్లవకవి గుమ్మడి విఠల్‌రావు(గద్దర్) సంస్మరణ సభ ఈనెల 20వ తేదీ సాయంత్రం 5 గంటలకు నిర్వహిస్తున్నట్లు సాహితీ స్రవంతి గుడివాడ యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు ఎల్.సురేంద్ర, జి.మాల్యాద్రి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక పాత మున్సిపల్ కార్యాలయం ఎదురు వీధిలో సీఐటీయూ ఆధ్వర్యంలో జరిగే ఈ సంస్మరణ సభకు పెద్ద సంఖ్యలో గద్దర్ అభిమానులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

నేడు ఉచిత వైద్య శిబిరం

వానపాముల(పెదపారుపూడి): మండలంలోని వానపాముల గ్రామంలో మార్పు ట్రస్టు ఆధ్వర్యంలో ఆదివారం మధ్యాహ్నం 2గంటలకు ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్న ట్రస్టు సభ్యులు రావూరి సాధిక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. చుట్టు పక్క గ్రామాల ప్రజలు ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

బంగారు నాణెం బహూకరణ

పామర్రు: పాల ఉత్పత్తిదారు కుటుంబానికి కల్యాణ మస్తు పథకం కింద 4 గ్రాముల బంగారు నాణేన్ని కృష్ణా మిల్క్ యూనియన్ ఆధ్వర్యంలో అందజేశారు. మండలంలోని కనుమూరు గ్రామంలోని పాలకేంద్రంలో తమ్మా వెంకన్న బాబు సభ్యుడు. ఈయన కుమార్తె అంజలి వివాహం సందర్భంగా కల్యాణ మస్తు పథకంలో భాగంగా 4 గ్రాముల బంగారు కాయిన్‌ను ఆమెకు యూనియన్ జిల్లా అధ్యక్షుడు చలసాని ఆంజనేయులు శనివారం అందజేశారు. యూనియన్ సభ్యులు సాయి, మల్లిఖార్జునరావు, సుజాత, పామర్రు ఎంసీసీ మేనేజర్ గోపిచంద్, రూట్ సూపర్‌వైజర్ కైలా రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

జాగ్రత్తలతో ప్రమాదాల నివారణ

బంటుమిల్లి: గ్యాస్ వినియోగదారులు కొద్దిపాటి జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని పెడన మండలం నడుపూరు గ్రామానికి చెందిన మీనాక్షి హెచ్‌పీ గ్యాస్ కంపెనీ వారు తెలిపారు. ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పెదతుమ్మిడి గ్రామంలో శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు ఇంట్లో గ్యాస్ వాడకం సమయంలో పాటించాల్సిన భద్రతా ప్రమాణాలు, గ్యాస్ ఆదా విధానం, ప్రమాదాల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.

బాల్య వివాహాలు చట్ట విరుద్ధం

చల్లపల్లి: బాల్య వివాహాలు చట్ట విరుద్ధమని పంచాయతీ ఈఓ పేర్ని మాధవేంద్రరావు అన్నారు. శనివారం స్థానిక గ్రామ పంచాయతీలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు బాల్యవివాహ నిషేధ చట్టం-2006పై ప్రచారం ప్రారంభించారు. పంచాయతీ, గ్రామ సచివాలయాలు,కళాశాలలు, పాఠశాలలు, రద్దీ ప్రదేశాల్లో అవగాహన బ్యానర్లు ఏర్పాటు చేశారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ కలతోటి సుధాకర్ సిబ్బంది పాల్గొన్నారు.

వేర్వేరు ప్రమాదాల్లో రెండు గేదెలు మృతి

కోనేరుసెంటర్: రెండుచోట్ల జరిగిన వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో రెండు పాడి గేదెలు మృతి చెందాయి. సేకరించిన వివరాల ప్రకారం బందరు నుంచి విజయవాడ వెళుతున్న కారు మూడు స్తంభాల సెంటర్ ఫ్లైఓవర్ సమీపంలో ఓ గేదెను ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో గేదె అక్కడికక్కడే మృతిచెందింది. అదే సమయంలో విజయవాడ నుంచి మచిలీపట్నం వస్తున్న మరో కారు రోడ్డుకు మరో వైపు వేరే గేదెను ఢీ కొంది. ఈ ప్రమాదంలోనూ గేదె మృతి చెందింది.

విద్యార్థుల్లో సేవాగుణం పెంపొందించాలి

బందరు డీఎస్పీ మాధవరెడ్డి



మచిలీపట్నంటౌన్: విద్యార్థుల్లో సేవాగుణం, సమాజం పట్ల బాధ్యతను మరింత పెంపొందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని బందరు డీఎస్పీ మాధవరెడ్డి అన్నారు. స్టార్ విద్యా సంస్థ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థుల్లో సమాజం పట్ల బాధ్యత పెంచేందుకుగానూ సేకరించిన లక్ష రూపాయలను వివిధ స్వచ్ఛంద సంస్థలకు శనివారం డీఎస్పీ మాధవరెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ విద్యార్థులకు కేవలం చదువే కాకుండా ఇతరులను ఆదుకునే గుణాన్ని, సమాజం పట్ల బాధ్యతతో వ్యవహరించే తత్వాన్ని నేర్పించాల్సిన అవసరం ఉందన్నారు. స్టార్ విద్యా సంస్థల యాజమాన్యాన్ని అభినందించారు. స్టార్ విద్యాసంస్థల ఫౌండర్ పేర్నేటి శ్రీరామ్, డైరెక్టర్ బొమ్మిడి అయ్యప్పస్వామి సేకరించిన లక్ష రూపాయలను రెడ్‌క్రాస్ సొసైటీ, మైత్రి ఫౌండేషన్, తులసీ హెల్పింగ్ హ్యాండ్స్, హెల్పింగ్ స్పాట్ ఆర్గనైజేషన్ ప్రతినిధులకు రూ. 25 వేలు చొప్పున ఇస్తామన్నారు. కార్యక్రమంలో ఆయా సంస్థల ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ మద్దతు దారుల విజయం

ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ అభినందన



అలీనఖీపాలెంలో సంబరాలు చేసుకొంటున్న వైఎస్సార్ సీపీ శ్రేణులు

పమిడిముక్కల: అలీనఖీపాలెంలో టీడీపీ కంచుకోటకు బీటలు వారాయి. వైఎస్సార్ సీపీ, టీడీపీ మద్దతుదారుల మధ్య హోరాహోరీగా జరిగిన అలీనఖీపాలెం 6వ వార్డు ఉప ఎన్నికలో వైఎస్సార్ సీపీ బలపరిచిన శాబానా జహా 11 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. వార్డులో మొత్తం 153 ఓట్లకు గాను 147 ఓట్లు పోలయ్యాయి. శాబానా జహాకు 79 ఓట్లు, టీడీపీ బలపరిచిన ఫాతిమాకు 68 ఓట్లు లభించాయి. ఎన్నికల అధికారి సుబ్రమణ్యం శాబానా జహాకు ధ్రువీకరణ పత్రం అందజేశారు. పమిడిముక్కల సీఐ చలపతిరావు ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు. జహా గెలుపొందడంతో గ్రామంలో సంబరాలు చేసుకొన్నారు. మసీదులో ప్రార్థనలు చేశారు. శాబానా జహాను ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్, ఎంపీటీసీ సజ్జాద్ అలీ, కో ఆప్షన్ సభ్యుడు దియానత్ అలీ, నాయకులు కొడాలి రాంబాబు, మారపాక మహేష్, కుమేల్, జవాద్ హుస్సేన్, మాజీ ఎంపీపీ శొంఠి వెంకటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షుడు యలమంచిలి గణేష్ అభినందించారు.

ఘన విజయం

ముదినేపల్లి రూరల్: మండలంలోని వణుదుర్రు పంచాయతీ సర్పంచ్ పదవికి శనివారం నిర్వహించిన ఉప ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ మద్దతుతో పోటీ చేసిన చిన్నం సుగుణబాబు ఘన విజయం సాధించారు. ఈ పంచాయతీ పరిధిలో మొత్తం 1,613 మంది ఓటర్లుండగా 1,346 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. వీటిలో సుగుణబాబు 792 ఓట్లు సాధించి 444 ఓట్ల మెజార్టీతో సర్పంచ్‌గా గెలుపొందారు. టీడీపీ బలపరిచిన అభ్యర్థి తోట వెంకటేశ్వరరావుకు కేవలం 348 ఓట్లు మాత్రమే పోల్ కాగా జనసేన అభ్యర్థికి 168 ఓట్లు వచ్చాయి. ఇండిపెండెంట్ అభ్యర్థికి 3 ఓట్లు రాగా నోటాకు 2 ఓట్లు వచ్చాయి. 31ఓట్లు చెల్లలేదు. పార్టీ నియోజకవర్గ నేత దూలం ఆదివినయ్‌కుమార్, ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, వైఎస్సార్ సీపీ మండల శాఖ అధ్యక్షుడు మోట్రు ఏసుబాబు విజయోత్సవంలో పాలుపంచుకున్నారు. పార్టీకి మద్దతు తెలిపి సుగుణబాబుకు ఘన విజయం చేకూర్చిన ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపారు.



చిన్నం సుగుణబాబు

పామర్రు: పెదపారుపూడి మండలం పాములపాడు గ్రామ 4వ వార్డు అభ్యర్థిగా పద్మావతి, వెంట్రప్రగడ గ్రామం 12వ వార్డు అభ్యర్థిగా గుర్విందపల్లి దయామణి వైఎస్సార్ సీపీ అభ్యర్థులుగా ఏకగ్రీవం అయ్యారు. గెలిచిన వార్డు మెంబర్లకు, ఎన్నికలలో సహకరించిన కార్యకర్తలకు, నాయకులకు పామర్రు శాసన సభ్యులు కైలే అనిల్‌కుమార్ అభినందనలు తెలిపారు.

శాశ్వత భూహక్కు సర్వే పరిశీలన

గుడివాడరూరల్: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టి అమలు చేస్తున్న జగనన్న శాశ్వత భూహక్కు సర్వేను ప్రజలు, రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో అనగాని వెంకటరమణ పేర్కొన్నారు. మండలంలోని మోటూరు గ్రామంలో జరుగుతున్న భూసర్వే కార్యక్రమాన్ని ఈవోపీఆర్డీ దేవరపల్లి వెంకటేశ్వరరావుతో కలసి శనివారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వే సిబ్బందికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న సరిహద్దు గొడవలు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు కూడా భూసర్వే వల్ల పరిష్కారం అవుతాయన్నారు. ఎటువంటి ఆస్తి, భూతగాదాలు లేకుండా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టి అమలు చేస్తుందని స్పష్టం చేశారు. మోటూరు గ్రామంలో జరుగుతున్న భూసర్వే కార్యక్రమాన్ని గ్రామస్తులు, రైతులు సద్వినియోగం చేసుకుని, సమస్యలను వెంటనే పరిష్కరించుకోవాలని ఆమె సూచించారు. పంచాయతీ కార్యదర్శి జనార్థన్, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు, భూసర్వే అధికారులు, సిబ్బంది, గ్రామస్తులు, రైతులు పాల్గొన్నారు.



మోటూరు గ్రామంలో భూసర్వేను పరిశీలిస్తున్న ఎంపీడీవో, ఈవోపీఆర్డీ తదితరులు

సీనియర్ ఫొటోగ్రాఫర్లకు సత్కారం

కూచిపూడి(మొవ్వ): అంతర్జాతీయ ఫొటోగ్రాఫర్స్ డే సందర్భంగా శనివారం మండలంలోని కూచిపూడిలో కూచిపూడి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో సీనియర్ ఫొటోగ్రాఫర్లను ఘనంగా సత్కరించారు. బ్లాక్ అండ్ వైట్ ఫోటోల కాలం నుంచి నేటివరకు కొనసాగిన సీనియర్ ఫొటోగ్రాఫర్లు పి.శంకరరావు (యద్దనపూడి), కావూరి పూర్ణచంద్రశర్మ(కూచిపూడి), మురారి సత్యనారాయణ రావు (పెదపూడి)లను సత్కరించారు. ఈ కార్యక్రమంలో కూచిపూడి అధ్యక్ష కార్యదర్శులు కే రామాంజనేయులు, వి.రవిబాబు, సభ్యులు పాగోలు రమేష్‌బాబు, బెల్లం కొండ వెంకటేశ్వరరావు, ఎస్.శ్రీనివాసరావు, కొండవీటి అమర బాలేశ్వరరావు, కోనేరు మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.



ఫొటోగ్రాఫర్లను సత్కరిస్తున్న రోటరీ సభ్యులు

ఘనంగా ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం

పామర్రు: స్థానిక శివరామకాంప్లెక్సులోని ఎన్టీఆర్ ఫ్యాషన్ స్టూడియో వద్ద నియోజకవర్గ ఫొటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. తొలుత స్థానిక గుడివాడ రోడ్డులోని సంధ్యా స్టూడియో వద్ద ఫొటోగ్రఫీ సృష్టికర్త లాయిస్ జాకస్, డాగురే చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అసోసియేషన్ నియోజకవర్గ అధ్యక్షుడు రాజశేఖర్ మాట్లాడుతూ లక్షల అక్షరాలకు ప్రతిరూపం ఒకఛాయా చిత్రం అని అన్నారు. ఫొటో గ్రాఫర్ లేనిదే సమాజ చరిత్రకు సాక్ష్యం ఉండదని తెలిపారు. ఫొటో గ్రాఫర్లుకు సరైన ఆదరణ లేక అనేక ఇబ్బందులుపడుతున్నారన్నారు. ప్రభుత్వం స్పందించి వారికి నిబంధనలు లేని బ్యాంక్‌రుణాలను, నివాస గృహాలకు స్థలాలను తదితరాలను అందజేయాలని అన్నారు. ఫొటో గ్రాఫర్లకు ఆర్థిక సహాయాన్ని అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫొటో గ్రాఫర్ల అసోసియేషన్ సభ్యులు నరేంద్ర, బల్లు సురేష్, శివకృష్ణ, నాగరాజు, సురేష్, చంటి కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



పామర్రులో డాగురె చిత్ర పటం వద్ద నివాళులర్పిస్తున్న ఫొటోగ్రాఫర్లు

కైకలూరు: ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని కై కలూరు నియోజకవర్గ ఫొటో అండ్ వీడియో గ్రాఫర్స్ శనివారం ఘనంగా నిర్వహించారు. రైల్వేస్టేషన్ రోడ్డులో కెమెరా సృష్టికర్త డాగురె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సంఘ మాజీ అధ్యక్షుడు సుమంత్ ఆధ్వర్యంలో సీనియర్ ఫొటోగ్రాఫర్స్ జాషువా, సుబ్రహ్మణ్యంను సన్మానించారు. పలువురు ఫొటోగ్రాఫర్లు మాట్లాడుతూ నేటి సాంకేతిక విజ్ఞానాన్ని ఫొటోగ్రాఫర్లు అందుపుచ్చుకుని ముందుకు సాగాలని కోరారు. కార్యక్రమంలో కైకలూరు పట్టణ సంఘ అధ్యక్షుడు సాగర్ బాబు, గౌరవ అధ్యక్షుడు టిఎస్ ఆచారి, ఉపాధ్యక్షుడు సుబ్రహ్మణ్యం, శ్రీహరి, వెంకన్న, పండు నవీన్, ప్రసాద్, శ్రీనివాస్, జగదీష్, తదితరులు పాల్గొన్నారు.



కైకలూరులో సీనియర్ ఫొటోగ్రాఫర్ జాషువాను సత్కరిస్తున్న సంఘ నాయకులు